**Visiting Professor Lecture Session on**

**"Security Analysis & Portfolio Management Accounting for Managers"**

**17th & 18th October, 2019**

**Organized by: Department of MBA**

## REPORT

Dr. G.V. Chalam, IIIT Campus Advisor, Sricity, Chittoor. He has lecture on Security analysis and portfolio Management, Accounting for Managers.

First day he lecture to all II MBA and II M.com Finance specialization students, he brief on investment, calculation of risk and revenue, asset valuation and shares valuation.

Second day he lecture to all I MBA students, he brief on accounts, accounts principles and qualities and functions of financial Manager, he explained how to know the financial status of a company by using effective accounting system.



Speech on Security Analysis by Dr. G.V. Chalam, IIIT Campus Advisor, Sricity, Chittoor






Students at the Guest Lecture

# NEWSPAPER CLIPPINGS

## పెట్టుబడులపై అవగాహన పెంచుకోవాలి

● ఆచార్య జీవి చలం



వన్‌టౌన్, అక్టోబర్ 18 (ప్రభన్యూస్) :విద్యార్థులు పెట్టుబడులపై అవగాహన పెంచుకోవాలని తద్వారా ఆర్థిక రంగంపై పట్టు సాధించాలని శ్రీ సిటీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఎడ్వైజర్ ఆచార్య జీవి చలం అన్నారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాలలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ఎనాలసిస్ అనే అంశంపై సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన ఆచార్య జీవి. చలం మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రంగాలు, సంస్థల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించటానికి అవకాశముంటుందన్నారు. పెట్టుబడులు పెట్టడానికి ముందు ఆ రంగంలో ఉన్న వృద్ధి అవకాశాలు, మంచి సంస్థలు వాటి భవిష్యత్ అంచనాలు, అవకాశాలు తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు పెట్టుబడుల విశ్లేషకులుగా ఎదగటానికి ముందు కొంత అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ప్రధానంగా పెట్టుబడులు పెట్టటం ద్వారా ఆయా ప్రాంతాల ఆర్థిక వృద్ధి, అభివృద్ధితో పాటుగా దేశాభ్యున్నతి తదితర అంశాలు ప్రభావితం అవుతాయన్నారు. కనుక ఆయా అంశాలపై మంచి పట్టు సాధించాలన్నారు. అందేకాకుండా విద్యార్థులు మేనేజ్‌మెంట్ రంగంలో మంచి అవకాశాలను అందిపుచ్చు కోవటానికి తగిన శ్రమ, చొరవ అవస రమన్నారు. తద్వారా మంచి ఉన్నతిని పొందటానికి అవకాశ ముంటుంద న్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు వారి వారి రంగాల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దటానికి పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డైరక్టర్ ఎస్. వేంకటేష్, విభాగాధిపతి మజరున్నీసా పాల్గొన్నారు.




పాల్గొన్న విద్యార్థినులు

విజయవాడ ఆంధ్రప్రభ Sat, 19 October 2019
https://epaper.prabhanews.com/c/44836268

ఈనాడు
epaper.eenadu.net

## ఆర్థిక రంగంపై పట్టు సాధించాలి

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు పెట్టుబడిపై అవగాహన పెంచుకోవాలని, తద్వారా ఆర్థిక రంగంపై పట్టు సాధించాలని.., అప్పుడే మనం విజయాలను సొంతం చేసుకోవచ్చని శ్రీసిటీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ సలహాదారు ఆచార్యులు జీవీ.చలం అన్నారు. కేబీఎన్ కళాశాల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో 'ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ఎనాలసిస్' అనే అంశంపై సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రంగాలు, సంస్థలలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఆర్థికాభివృద్ధిని సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు పెట్టుబడుల విశ్లేషకులుగా ఎదగడానికి కొంత అధ్యయనం చేయాల్సిన అవసరమనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. విద్యార్థులు మేనేజ్‌మెంట్ రంగంలో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి తగిన శ్రమ, చొరవ అవసరమని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డైరెక్టర్ ఎస్.వెకంటేష్, విభాగాధిపతి మజరున్నీసా, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వివరిస్తున్న జి.వి.చలం

Date : 19/10/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI )
PageNo : Page 01

# పెట్టుబడులపై అవగాహన పెంచుకోవాలి

**శ్రీ సిటీ ట్రిపుల్ ఐటి క్యాంపస్ ఎడ్వైజర్ ఆచార్య జి.వి.చలం**

ప్రజాశక్తి – వన్‌టౌన్

విద్యార్థులు పెట్టుబడులపై అవగాహన పెంచుకోవాలని తద్వారా ఆర్థిక రంగంపై పట్టు సాధించాలని శ్రీ సిటీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఎడ్వైజర్ ఆచార్య జి.వి. చలం అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలలో 'ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ఎనాలసిస్' సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన ఆచార్య జి.వి. చలం మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రంగాలు, సంస్థలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించటానికి అవకాశముంటుందన్నారు. పెట్టుబడులు పెట్టడానికి ముందు ఆ రంగంలో ఉన్న వృద్ధి అవకాశాలు, మంచి సంస్థలు వాటి భవిష్యత్ అంచనాలు, అవకాశాలు తదితర అంశాలపై లోతైన అధ్యయనం



మాట్లాడుతున్న చలం



సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

అవసరమన్నారు. విద్యార్థులు పెట్టుబడుల విశ్లేషకులుగా ఎదగటానికి ముందు కొంత అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ప్రధానంగా పెట్టుబడులు పెట్టడం ద్వారా ఆయా ప్రాంతా ఆర్థిక వృద్ధి, అభివృద్ధితో పాటుగా దేశాభ్యున్నతి తదితర అంశాలు ప్రభావితమవుతాయన్నారు. కనుక ఆయా అంశాలపై మంచి పట్టు సాధించాలన్నారు. అంతేగాకుండా విద్యార్థులు మేనేజ్‌మెంట్ రంగంలో మంచి అవకాశాను అందిపుచ్చుకోవటానికి తగిన శ్రమ, చొరవ అవసరమన్నారు. తద్వారా మంచి ఉన్నతిని పొందటానికి అవకాశముంటుందన్నారు. కళాశా ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు వారి వారి రంగాల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దటానికి పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డైరెక్టర్ ఎస్. వెంకటేష్, విభాగాధిపతి మజరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

Sat, 19 October 2019
epaper.prajasakti.com/c/44836404

# ఆర్థిక వ్యవస్థపై పట్టు సాధించాలి

వన్‌టౌన్ : విద్యార్థులు ఆర్థిక వ్యవస్థపై పట్టు సాధించినప్పుడు మంచి విశ్లేషకులుగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందని శ్రీ సిటీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఎడ్వైజర్ ఆచార్య జీవీ చలం అన్నారు. కేబీఎస్ కళాశాల స్కూల్ ఆఫ్ మేనేజమెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో 'ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ఎనాలసిస్' సదస్సును శుక్రవారం నిర్వహించారు. ముఖ్య వక్తగా హాజరైన ఆచార్య చలం మాట్లాడుతూ విద్యార్థులు పెట్టుబడుల విశ్లేషకులుగా ఎదగటానికి ముందు కొంత అధ్యయనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు, స్కూల్ ఆఫ్ మేనేజమెంట్ స్టడీస్ డైరెక్టర్ ఎస్.వెంకటేష్, విభాగాధిపతి మజరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
Sat, 19 October 2019
https://epaper.sakshi.com/c/44